# Tara Government College Sangareddy

*(Autonomous)*

*Accredited 'B' by NAAC*

An ISO 9001: 2015 certified college

## *NATIONAL SERVICE SCHEME*

## "Tree Plantation Programme 06-06-2017"

NSS units of Tara Government College(A), Sangareddy organized "Tree Plantation Programme on 06.06.2017 under the chairmanship of Sri B. Rajendra Kumar. Theme given to this programme was Protect Environment. Students, NSS volunteers were attended for this programme

## పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ




- జిల్లాలో 20 మంది విద్యార్థులతో అవగాహన
- 125 కి.మీ మేర సాగనున్న ర్యాలీ
- జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగలిగిద్ద మండలం ముక్తాపూర్ గ్రామానికి చెందిన డిగ్రీ, ఇంటర్, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల బృందం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడానికి చేపట్టిన పాదయాత్రను కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ మాణిక్కరాజ్ కణ్ణన్ జెండా ఊపి ప్రారంభించారు.

20మంది విద్యార్థులతో కూడిన బృందం గత సంవత్సరం నుండి ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడానికి పాదయాత్ర చేస్తున్నట్టు విద్యార్థి జ్ఞానేశ్వర్ తెలిపారు. గత సంవత్సరం వేసవి సెలవులు ప్రారంభంకాగానే పాదయాత్ర చేస్తూ పలు గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించామని, సుమారు 125 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశామని తెలిపారు. ఈ సంవత్సరం ప్రపంచ ధరిత్రి దినోత్సవం నుండి పాదయాత్రతో బయలుదేరి నాగిల్‌గిద్ద, కంగ్టి, మనూర్ మండలాల్లోని 11 ➤ మిగతా 2లో..

నవతెలంగాణ Tue, 06 June 2017
epaper.navatelangana.com/c/35157660

# పర్యావరణ పరిరక్షణకు పాదయాత్ర




పాదయాత్రను ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ నిఖిలారెడ్డి

సంగారెడ్డి టౌన్ : పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ పీజీ విద్యార్థి జ్ఞానేశ్వర్ పాఠశాల విద్యార్థులతో పాదయాత్ర చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ పాదయాత్రను కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ నిఖిలారెడ్డి ప్రారంభించారు. అక్కడి నుంచి పాదయాత్ర పట్టణంలోని ఐబీకి చేరుకుంది. ఐబీలో పాదయాత్ర చేపట్టిన జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ప్రజలు పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వాతావరణ కాలుష్యం కాకుండా ప్లాస్టిక్‌ను వాడవద్దన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి తాను పర్యావరణ పరిరక్షణ కోసం పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాదయాత్రలు చేపట్టానని, ఇప్పటి వరకు 800 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టానన్నారు. పాదయాత్రలో 6 నుంచి 10తరగతుల విద్యార్థులు నరేష్, కృష్ణ, పండరి, సిద్ధలింగేశ్వర్, కిరణ్, సాయికుమార్, దశరత్, సతీశ్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ
సంగారెడ్డి
Wed, 06 June 2018
https://epaper.ntnews.com/c/35157333

Principal(FAC)
PRINCIPAL
TARA GOVT. COLLEGE
AUTONOMOUS
SANGAREDDY-502 001